TIMES OF VARTHA (5-12-23)f_times of varha main (13-2).qxd 12/5/2023 8:38 AM Page 2



# ఎల్లవేళలా మీ వెంటే ఉంటా

**ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,నాయకులు అధైర్యపడవద్దు**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి.**



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్లో జరిగిన ఓ కార్యక్రమములో పీవీఆర్ మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలు, నాయకులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గ నాకు ఓటు వేసిన అభిమానులకు, కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలకు, నాయ కులకు, ప్రజలకు పేరు పేరునా ధన్య వాదములు తెలిపారు. అలాగే ఆర్మూర్ ఎమ్మెల్యేగా గెలు పొందిన బిజెపి పార్టీ పైడి రాకేశ్ రెడ్డి కి ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఆర్మూర్ లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన నైతికంగా మనమే గెలిచినామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉంది కావున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధైర్య పడవద్దు అని, నియోజకవర్గ ప్రజలకు దగ్గరుండి పని చేయాల్సిన బాధ్యత మనదేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, నియోజకవర్గంలోని ప్రతి అభివృద్ధి పనులకు నా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని,ఆర్మూర్ నియోజవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా మీకు ముందుండి నడిపిస్తానని, అభిమానులు ప్రజలు అధైర్య పడవద్దని నేను మీకు మాటిస్తున్నానని పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఎల్లవేళలా నన్ను సంప్రదించవచ్చు అని అన్నారు.

# దన్పాల్ సూర్యనారాయణ గెలుపు పై న్యాయవాదుల విజయోత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అసెంబ్లీ ఎన్నికలలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా దన్పాల్ సూర్యనారాయణ గుప్తా గెలుపొందం పట్ల నిజామాబాద్ జిల్లా కోర్టు ఎదుట న్యాయవాదుల టపాకాయల పేల్చి మిఠాయిలు స్వీట్లు పంచిపెట్టకొని ఘనంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ న్యాయవాది పి. వెంకటేశ్వర్ మాట్లడుతూ ఈ గెలుపు ప్రజా విజయం కొనియాడారు. ఇదే స్ఫూర్తితో నగర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ లీగల్ సెల్ న్యాయవాదులు జగన్మోహన్ గౌడ్, బండారి కృష్ణనంద్, బిట్ల రవి, వసంత్ రావు, విఘ్నేష్, మధుసూదన్ గౌడ్, రావులపల్లి జగదీశ్వర్ రావు, జీ.వి. కృపాకర్ రెడ్డి, విక్రమ్, జేపీ లోహియా, వెంకట్రమణ గౌడ్, నాగని తుకారాం, పిల్లి శ్రీకాంత్, మెదరి శేఖర్, కేశవ రావు, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# పి ఎస్ ఆర్ బి డి వర్కర్స్ కాలనీలో విజయోత్సవ సంబరాలు...



టైమ్స్ ఆఫ్ వార్త ౨ బాన్సువాడ:

బాన్సువాడ మున్సి పాలిటీ పరిధి,లోని తహసిల్దార్ కార్యా లయానికి ఎదురుగా ఉన్న పి ఎస్ ఆర్ బి డి వర్కర్స్ కాలనీలో పోచారం శ్రీనివాస్ రెడ్డి గెలుపు సంద ర్భాన్ని పురస్క రించుకొని విజ యోత్సవ ర్యాలీ నిర్వ హించారు.స్థానిక బారాస నాయ కులు, కాలనీ వాసులు, కలిసి ర్యాలీ చేపట్టారు. తెలంగాణకు, పోచారం శ్రీనివాస్ రెడ్డికి అను కూలంగా నినాదించారు. ఈ కార్య క్రమంలో పి ఎస్ ఆర్ బి డి వర్కర్స్ కాలనీ స్థానిక బారాస నాయకులు గంజి వార్ చందు, గంగా ధర్, సతీష్, దత్తు, సత్యం, నగేష్, కృష్ణ, సంజీవ్ రావ్, తోపాటు కాలనీ వాసులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన అయ్యప్ప గురు స్వామి



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

కామారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంకటరమణారెడ్డిని అయ్యప్ప గురు స్వామి వెంకట సుబ్బారావు సన్మానించారు. మండల కేంద్రానికి చెందిన గురుస్వామి వెంకట సుబ్బారావు తో పాటు పలువురు అయ్యప్ప స్వాములు ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా గురుస్వామి వెంకట సుబ్బారావు సూచించారు.

# అందరికీ అందుబాటులో ఉంటా





**అభివృద్ధి కోసం పాటుపడుతా**

**ఇందూరు ప్రజల ఆశీర్వాదం తోనే నా గెలుపు**

**నా గెలుపు ప్రధానీ మోడీకి అంకితం**

**నిజామాబాదు అర్బన్ శాసనసభ్యుడు దన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇందూరు ప్రజల ఆదరాభిమానాలతో ఎమ్మెల్యేగా గెలిపించుకున్న నిజామాబాద్ నగర ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటూ వారి సంక్షేమంతో పాటు నగర అభివృద్ధి కోసం పాటుపడతానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. శాసనసభ ఎన్నికల్లో తాజాగా గెలుపొందిన ఆయన భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఇందూరు ప్రజల ఆశీర్వాదంతోనే గెలుపొందానని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నా గెలుపునకు సాయ శక్తుల కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, బూత్ స్థాయి సభ్యులకు, నగరం లోని అన్ని వర్గాల ప్రజలకు, మీడియా మిత్రులకు, పోలీస్ సిబ్బందికి, ఎన్నికల అధికారులకు, ధన్యవాదములు తెలిపారు. నగర అభివృద్ధి లక్ష్యంగా ఒక సేవకుడిలా పని చేస్తా అన్నారు. కేంద్రం లోని మోదీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి పథకాన్ని నగరంలోనీ ఇంటింటికి తీసుకెళతామని అన్నారు. అంతేకాకుండా నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా నగరంలో ప్రతి 6 నెలల కోసారి జాబ్ మేళా నిర్వహిస్తాం అన్నారు. అదేవిధంగా నగరంలోని ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకు ఇల్లు వచ్చేలా కృషి చేస్తామని తెలియచేశారు. అర్బన్ నియోజకవర్గాన్ని అద్భుతమైనా నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని పేర్కొన్నారు. సమాజ సేవలో నిరంతరం నా ట్రస్ట్ ద్వారా సేవ కార్యక్రమాలు కొనసాగుతాయి అన్నారు. ప్రజల అందరు అభివృద్ధికి సహకరించాలని కోరారు. దీంతోపాటు కాలోనిలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ వాళ్ళ ఇబ్బంది కాకుండా చూస్తాను అని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలతో మమేకమై మీకు అండగా ఉంటాను అన్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన ఈ విజయం భారత ప్రధాని నరేంద్ర మోడీకే అంకితం అని ఆయన తెలిపారు.ఇందూరు గడ్డ.. బిజెపి అడ్డ..ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బస్వాపురం లక్ష్మి నరసయ్య మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యునిగా ధన్పాల్ సూర్యనారాయణ గెలుపొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాజకీయంగా కాకుండా తాను స్వయంగా కలిసి చదువుకున్న పాఠశాల తరగతిలోని ఒక మిత్రుడు అని ఆయన సంతోషం వెలిబుచ్చారు. నిజామాబాద్ అర్బన్ లోనే కాకుండా జిల్లాలోని ఆర్మూర్ శాసనసభ్యుడు పైడి రాకేష్ రెడ్డి సైతం జిల్లా నుంచి రెండు భారతీయ జనతా పార్టీ శాసనసభ స్థానాలు సాధించడం పార్టీకే గర్వకారణం అన్నారు. అందుకే ఇందూరు గడ్డ బిజెపి అడ్డగా భావిస్తున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బిజెపి అభ్యర్థుల గెలుపు వెనుక కార్యకర్తలు నాయకుల కృషి ఎంతో ఉందని వారందరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో విజయ డంకా మోగించి తెలంగాణ రాష్ట్రంలోనూ బిజెపి జెండా ఎగరవేయాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా గెలుపొందిన ధన్పాల్ సూర్యనారాయణను శాలువా, ఫ్లవర్ బొకే తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసంబ్లీ కన్వీనర్ పంచ రెడ్డి లింగం, జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, పడుగేల వెంకటేష్, కార్పొరేటర్లు మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సిద్ధ రామేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండల కేంద్ర శివారులోని సిద్ధ రామేశ్వర ఆలయంలో సోమవారం అదనపు కలెక్టర్ చంద్రమోహన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాణా అధికారి పద్మ, ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, కలెక్టర్ దంపతులకు స్వామివారి తీర్థప్రసాదాలతో పాటు ప్రాతిమను అందజేశారు.

# మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూరు మండల కేంద్రంలో సోమ వారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద, భారీ ర్యాలీ నిర్వహించి సంబరాలు నిర్వ హించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లా డుతూ.కాంగ్రెస్ పార్టీ అధికారం లోనికి రావడంతో పాటు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఎన్నిక కావడం ఖాయమని అధికారం లోనికి రాగానే 6 గ్యా రంటీలను అమలు చేస్తామన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రజా పతినిధులు పాల్గొన్నారు.

# షకీల్ ఓటమిపై పోస్టుమార్టం

**ఎమ్మెల్యే షకీల్ ఫలితాలపై బిఆరెస్ లో అంతర్మథనం....**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



బోధన్ ప్రజలిచ్చిన తీర్పు బిఆరెస్ నేతలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందా..? బోధన్ అసెంబ్లీ నియోజకవర్గంలో రెండు లక్షల మంది ఓటర్లతో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు రావటాన్ని అధికార పార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. బిఆరెస్ లోబలమైన నేతలను కల్గి ఉండడం, అధికారాన్ని ఉపయోగించుకోవడం.. ప్రలోభాలకు గురిచేసినప్పటికీ జనాలు తమకు వ్యతిరేకంగా ఓటు వేయడంతో అర్థంకాని పరిస్థితుల్లోకి బిఆరెస్ నేతలు జారిపోయారు. సీఎం కేసిఆర్, మంత్రి హరీష్ రావు నియోజకవర్గం ఇంచార్జ్ ఎమ్మెల్సీ కవితలు క్యాంపెనింగ్ చేసినా ఓటమి మాత్రం తప్పలేదంటే తప్పిదాలు ఎక్కడ జరిగాయోనని బిఆరెస్ శ్రేణులు తీవ్రంగా ఆలోచిస్తున్నారు. అయితే ఎన్నికల ప్రచారంలో ద్వితీయ శ్రేణి నాయకులు ఎమ్మెల్యే షకీల్ కు అనుకూలంగా వ్యవహరించలేదనేది ఇప్పుడు బిఆరెస్ శ్రేణుల్లో మెదులుతున్న ప్రశ్నలు. ప్రలోభాలకు లోనై షకీల్ కు వ్యతిరేకంగానో లేదా నిర్లక్ష్యం గానో వ్యవహారించారనేది కార్యకర్తల అనుమానం. నియోజకవర్గంలో మండలస్థాయి,జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులున్నా వారి ఇలాఖాలోనే బిఆరెస్ రెండు,మూడో స్థానంలోకి వెళ్లడంతో వారెలా పనిచేసారనేది బిఆరెస్ శ్రేణుల ఆరోపణ. ఎన్నికల్లో ఓటమిపై ఆరా తీయగా ప్రభుత్వంపై, ఎమ్మెల్యే అభ్యర్థి పై వ్యతిరేకత కంటే స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులపై వ్యతిరేకత ఉందనేది తేటతెల్లం అవుతుంది. అంతే కాకుండా నియోజకవర్గం లో ముఖ్యమైన నేతలనే నమ్ముకొని కొందరిని ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా చూసారానే ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల నగరా మోగగానే బోధన్ మున్సిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి తో పాటు పలువురు కౌన్సిలర్ లు, ఎడపల్లి మండలంలో పలువురు సర్పంచులు ఇతర పార్టీలకు జంప్ కావడం ఓకారణం కూడా.అధికార పార్టీలో నుండి ఇతర పార్టీలకు వెళ్లడంతో పాటు బిఆరెస్ పార్టీలోనే ఉంటూ స్లీపర్ సెల్స్ లా పనిచేసేవాళ్ళు ఎక్కువయ్యారు.దీనిని గమనించలేని షకీల్ వారికే అన్నీ కట్టబెట్టారు. ఓటర్లకు పంపకాల్లో సైతం విచక్షణ చూపేరనేది జనాల ఆరోపణ.అంతే కాకుండా బోధన్ మున్సిపల్ కౌన్సిలర్లపై ఎమ్మెల్యే షకీల్ కేసులు పెట్టడం బిఆరెస్ ఓటమికి మలుపు అని చెప్పవచ్చు. ఎమ్మెల్యే షకీల్ సామాజిక వర్గానికి చెందిన కౌన్సిలర్ పైనే కేసులు పెట్టడం జీర్ణించు కోలేని ఆవర్గం ఎన్నికల్లో దెబ్బ కొట్టారనేది బూతుల వారీగా వెలువడిన ఫలితాలను చూస్తే అర్థమవుతుంది. అలాగే ఎన్నికల ప్రచారంలో భాగంగా అంబం, ఏఆర్పీ క్యాంపు, బ్రాహ్మణ పల్లి, జైతపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే షకీల్ కు ప్రజల నుండి,కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి నిరసన సెగలు తగలడం,ఈ నిరసనలో బిఆరెస్, బీజేపీ, కాంగ్రెస్ శ్రేణుల మధ్య దాడుల పరంపర కొనసాగడం,ఎమ్మెల్యే షకీల్ ప్రత్యక్షంగా ఇతర పార్టీల నాయకులపై విరుచుకు పడడం,లాఠీఛార్జ్ చేయించడంవంటివి ఓటమికి ముఖ్యకారణాలని జనాలు పేర్కొంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు పకడ్బందీగా అమలు చేస్తాం... యలమంచిలి శ్రీనివాసరావు



టైమ్స్ ఆఫ్ వార్త ౨- బాన్సువాడ:

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పకడ్బందీగా అమలు చేస్తామని బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీల పురం రాష్ట్ర అధ్యక్షుడు యలమంచిలి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం వర్ని మండల కేంద్రం తో పాటు తగిలేపల్లి, పాత వర్ని, నెహ్రూ నగర్, జలాల్ పూర్, తోపాటు బాన్స్ వాడ నియోజకవర్గం లోని వర్ని మండలం తగిలేపల్లి గ్రామములో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సీనియర్ నాయకు లు, మాజీ ఎంపీటీసీ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు యలమంచలి శ్రీనివాస్ రావు కార్యకర్తలతో మాట్లాడుతూ మెజారిటీ శాసనసభ్యులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతున్నా తరుణం లో నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి సహకరంతో కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీప్రకటించిన ఆరు గ్యారంటీ లు సంక్షేమ కార్యక్రమాలు నేరుగా లబ్ధి దారులకు చేకూరుస్తామని, రాబోయే రోజుల్లో ఎంపీ స్థానాలు గెలిపించు కొని, స్థానిక ఎన్నికల్లో కూడా మెజారిటీ స్థానాలు దక్కించు కుంటామని తద్వారా కాంగ్రెస్ పార్టీకి బలమైన నియోజకవర్గం తీర్చిదిద్దుతామని, నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు గంగా ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు రెడ్డి రాంబాబు,అడ్వకేట్ బానోత్ రమేష్,మాజీ ఎంపీటీసీ శ్రీహరి,బక్క భాస్కర్ మల్లి కార్జునప్ప, చింతం రమేష్,బక్క శంకర్, యాదుల్, చింతం గ్యాను, డోళ్ళ గణేష్, సీనియర్ నాయకులు మొయిను ద్ధిన్, సొసైటీ డైరెక్టర్ గంగప్ప, వర్ని సురేష్, ఎర్రోళ్ల రవి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

